# ప్రేమవలయం

— కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు

రాంబాబు వంచిన తల ఎత్తకుండా నిలబడి వున్నాడు. నలుగురూ నానా మాటలంటున్నారు. కస్తూరి వెక్కుతూండటం వరండాలోకి స్పష్టంగా వినబడుతూంది.

''ఎంత అఘాయిత్యానికి తలపడ్డావ్. రోజూ పేపర్లో చదువుతూంటే ఏమో అనుకున్నాను. ఏదైనా కళ్ళారా చూస్తేగాని తెలియదు'' కబళించేట్టు చూశారు రాంబాబుని అందరూ.

''చదువుకున్న వాడన్నమాటేగాని తేనెపూసిన కత్తి పైకి గంగిగోవులా కనబడేవాడు. మంచి వాడనుకున్నాం. కాని కొంపలు కూల్చే వాడని కలగన్నామా? బుగ్గలు నొక్కుకున్నారు ఆడవాళ్ళు.

ఆ వీధిలో ఏ అపచారం జరిగినా చూసి భరించలేరు. ఘటనా స్థలానికి వచ్చి వాలారు అందరు.

''ఇలాంటి వాళ్ళను పూరికే వదిలేయకూడదు. జన్మలో ఇలాంటి పనిచేయకుండా శ్రీ కృష్ణ జన్మస్థానానికి పంపాలి.''

కస్తూరి యింకా వెక్కుతూనే వుంది. వీళ్ళిలా అంటున్నంతాసేపు ఆమె అలా వెక్కుతూండాలనే పంతం పట్టినట్టుంది.

''అయ్యా అయిందేదో అయింది. సమయానికి మీరంతావచ్చి ఆదుకున్నారు కాబట్టి సరిపోయింది. లేకుంటే నా కూతురు బ్రతుకుబండలై పోయేది. నేను మీకు ఎంతైనా ఋణపడ్డాను. ఆడపిల్లల్ని కన్నవాళ్ళం. అల్లరైతే అప్రతిష్ట మాకే అతనికి కాదు'' అన్నాడు కస్తూరి తండ్రి.

''అలాని వదిలేస్తే ఎలా? మేం ఒక్క క్షణం లేట్టైతే ఎంత అఘాయిత్యం జరిగేది. ఆ తర్వాత ఎవరేమనుకుంటే మాత్రం ఏం ప్రయోజనం. నేను చెప్పినట్టు పోలీసు రిపోర్టు ఇవ్వండి. మరణశిక్ష కాకపోతే యావజ్జీవ కారాగార శిక్షయినా పడుతుంది.'' అంటున్నారు ఒకరు.

''ఎందుకులెండి అన్నయ్యగారూ! పోలీసు స్టేషన్లూ, కోర్టులూ అంటూ తిరగడం. దానివల్ల కల్సివచ్చేదేముంది. జరిగినదేదో జరిగింది. ఖర్మ కాలి ఆడపిల్లను ఒంటరిగా యింట్లో వదిలి ఇద్దరం అలా వెళ్ళాం. మా రోజులు బాగాలేదు. అల్లరిపాలయ్యాం'' కస్తూరితల్లి వాపోయింది.

రాంబాబు వంచిన తలెత్తాడు. అందరివంక ఒక్కసారి చూశాడు. లోపల్నుంచి కస్తూరి వెక్కుతూనే వుంది.

''కస్తూరిని నేను పెళ్ళిచేసుకుంటాను.'' అన్నాడు, వెక్కు ఆగిపోయింది.

కస్తూరి తండ్రి కళ్ళు తుడుచుకున్నాడు. తల్లి ఆనందంతో తల్లడిల్లిపోయింది.

* * *


''ఏమండీ! బయట టులెట్ బోర్డు చూసి వచ్చాను. రాఘవయ్యగారు వినయంవుట్టిపడుతూ అన్నారు.

''ఈ వూళ్ళోకి మీరు కొత్తగా రావడమా? ట్రాన్స్ఫర్‌మీద వచ్చారా?''

''ట్రాన్స్ఫర్ కాదండి! రిటైరయ్యాను. అన్ని బరువు బాధ్యతలు తీర్చుకున్నాను. కానీ ఆఖరి అమ్మాయి వుంది. ఇక్కడ పి.జి. కోర్సులో చేర్పించాలని వచ్చాం.

రాంబాబు ముఖం విప్పారింది. అద్దె ఓ వంద తక్కువ చెప్పాడు ఎక్కువ చెబితే ఎక్కడ జారుకుంటాడో, పి.జి. సుందరి ఎక్కడ దూరమైపోతుందేమోనని!

రాఘవయ్య గారు ఎంత వద్దన్నా అడ్వాన్సు చెల్లించి కుటుంబసమేతంగా వాటాలో వచ్చి చేరాడు. పి.జి. సుందరిని చూసి వంద తక్కువైనా ఇలాంటివాళ్ళకు ఇల్లు అద్దెకిచ్చి జీవితంలో ఓ మంచిపని చేశానని సంతృప్తిపడ్డాడు.



పి.జి. సుందరి తను ముందు వూహించుకున్నంత అందంగా లేకపోయినా రాంబాబు నిరుత్సాహపడలేదు. ముఖంలో ఆకర్షణ వుంది. కళ్ళలో చమక్కు వుంది. తనుపడ్డ నష్టానికి కష్టానికీ అంతకన్నా ఎక్కువ ఆశించడం భావ్యంకాదని రాంబాబు సరిపెట్టుకున్నాడు. ఎంతసేపు అందాన్ని షోకేసులో చూస్తూ వుండిపోవడం. కాలు చెయ్యి కూడతీసుకొని అన్నాడు.

"ఏమండీ మీ అమ్మా నాన్నా చాలా మంచి వాళ్ళండీ"

సుందరి అందంగా అయోమయంగా చూసింది. ఏమిటి రాంబాబు ఇలా అంటున్నాడని. మళ్ళీ రాంబాబే దాని వ్యాఖ్యానం ఇచ్చాడు.

'మీ వాళ్ళు ఇంట్లో లేకుండా సినిమాకు వెళ్ళారుగా"

"ఓహ్ ఆదా! నేనేమిటో అనుకున్నాను. సినిమా బాగుంటే నేనే వెళ్ళమన్నాను" సుందరి నవ్వింది. రాంబాబు మెలికలు తిరిగిపోయాడు.

"మరి మీరు వెళ్ళలేదేమండీ?"

"నెలరోజులుగా మీ అవస్థచూసి జాలివేసి వెళ్ళలేదు. ఆడపిల్లతో మాట్లాడాలంటే ఎందుకంత భయం" సుందరి మాటకలిపింది.

"పెద్దవాళ్ళు ఉండగా ఏంమాట్లాడతామండీ! ఏమైనా అనుకోరూ."

"కస్తూరిగారూ! చాలా థాంక్స్! నా బాధను అర్థం చేసుకున్నారు. లేకుంటే నెలల తరబడి నేను శివరాత్రి జాగారం చేస్తూ దేవదాసులా అయిపోయేవాడ్ని. మిమ్మల్ని పలకరించాలని ఎంత తపనపడ్డాననుకున్నారు. మీరు కన్నెత్తయినా చూడరయ్యే. బహుశ మీకు అలాంటి ఉద్దేశ్యం లేదేమోనని అనుకున్నాను" రాంబాబు ఇంకా మెలికలు తిరుగుతూనేవున్నాడు.

"ఎలాంటి ఉద్దేశ్యం?" కస్తూరి కళ్ళతో చురక వేసింది. ఆ వేడికి వాడికి రాంబాబు మెలికలు తిరగడం మరింత ఎక్కువైంది.

"అదే ఇలాంటి ఉద్దేశ్యం. ఐ మీన్ నాతో మాట్లాడాలని"

"ఏం నేను ఆడదాన్ని కాదనుకున్నారా? లేకపోతే మీ మగవాళ్ళొక్కరికే తెలుసనా?"

"అబ్బెబ్బే! నా ఉద్దేశం అది కాదండీ. ఎంతైనా ఆడవాళ్ళుకదా! బిడియపడతారు కదాని"

"రాంబాబుగారూ! బిడియపడేవాళ్ళే ప్రేమించగలుగుతారు. అందుకే ప్రేమించేదికూడా ఆడవాళ్ళే. మీ మగవాళ్ళు ప్రేమతప్ప మరింకేమైనా చెయ్యగలరు!"

"నేను అందరిలాంటివాడ్ని కాదండీ! కావాలంటే మీరు టెస్టుచేసి చూడండి" రాంబాబు మెలికలు తిరిగడం ఆపేశాడు. ఆవేశంతో ఊగుతున్నాడు.

"అయితే మీరు ఉన్నఫళాన మా ఇంట్లోకి రండి చూద్దాం"

రాంబాబు కంగారుపడ్డాడు. సుందరిని పైనుంచి కిందవరకు ఒక్కసారి చూశాడు.

# విజ్ఞాన ప్రవంతి

- జపాన్‌లోని "యువైరిషింబన్" 90, 53 196 కాపీలతో ఉదయం 19, 14, 886 కాపీలతో సాయంకాలం మొత్తం 1,39,68,082 కాపీలతో ప్రపంచంలో అత్యధిక సర్కులేషన్ గల దినపత్రిక.
- అమెరికాలోని "టి.వి.గైడ్" 1,71,15,223 కాపీలతో ప్రపంచంలో అత్యధిక సర్కులేషన్‌గల వారపత్రిక.
- వాషింగ్టన్‌కు చెందిన "ప్రపంచం ఎలా మొదలయింది" అనే ఆంగ్లపుస్తకాన్ని రచించిన 4 సంవత్సరాల "డొరతిస్ట్రియిట్" ప్రపంచంలోని అతిచిన్న రచయిత.
- లండన్‌లో ప్రెడెరిక ఎవలైన్ స్టిల్‌వెల్‌కుక్ "రాసిన 95,940 మాటలుగల వీలునామా అతిపెద్దది. జర్మనీకిచెందిన "హెర్‌కార్ల్ రూబ్" రాసిన 3 మాటలుగల వీలునామా అతి చిన్నది.

-కె. రాధ, నెల్లూరు

- ప్రపంచంలో అత్యంతశక్తివంతమైన "లైట్ హౌస్" ఫ్రాన్స్‌లోఉంది. 1638లో నెలకొల్పిన దీనికి 1939లో మెరుగులుదిద్దారు.
- ఢిల్లీలోని చాందినీ చౌక్ సమీపంలోఉన్న దిగంబరలాల్ జైన్‌మందిర్‌లో "ఛారిటీ బర్డ్స్" అనే ఒక ఆస్పత్రి 1926నుంచి పని చేస్తుంది. ఇక్కడదాదాపు 8000 పక్షులు చికిత్స పొందుతాయి.

-డి. పార్థసారధి, అమలాపురం

- తొలిసారిగా "జైహింద్" అనే పదాన్ని ఉపయోగించిన భారతవీరుడు సుభాష్ చంద్రబోస్.
- ప్రపంచంలో ఒక్క జపాన్‌దేశంలోనే విద్యార్థులకు కుడి ఎడమ రెండుచేతులతో రాయడం నేర్పిస్తారు.

-చిట్యాల ప్రభాకర్‌రెడ్డి, గోదావరిఖని

- తుపాకిమందును 1241లో "రోగర్‌బేకన్" కనుగొన్నాడు.
- కిసోవారి అనుపక్షి అయిదు అడుగులఎత్తును కలిగి, మానవుని సైతం భక్షిస్తుంది.


-యస్. జహీర్, కనిగిరి

- ప్రపంచంలో టి.టి. 5050 అను సరస్సు అత్యంత ఎత్తైన స్థానంలోఉంది. 12, 500 అడుగుల ఎత్తునఉంది. ఇది అమెరికాలోని ఎడీస్ పర్వతశ్రేణులలో ఉంది.
- ప్రపంచంలో సికోయా జాతికిచెందిన చెట్లు మిక్కిలి పొడవైనవి. సికోయావృక్షం ఎత్తు 383 అడుగులు. ఇవి అమెరికాలోని కాలిఫోర్నియా రాజ్యంలో ఉన్నాయి.

-ఎ. వెంకటేశ్వరరావు, తణుకు

- సోవియట్ రష్యాలో ప్రపంచంలోనే పొడవైన విద్యుదీకరించినరైలుమార్గాలున్నాయి మొత్తం వీటిపొడవు 50 వేల కిలోమీటర్లు.
- ఒకమనిషి తన జీవితకాలంలో మాట్లాడినదంతా రాతపూర్వకంగా ఉంచితే 400 పేజీల గ్రంధాలు 1000 అవుతాయిట.
- మొట్టమొదటి ఆధునికాంధ్రా సాహిత్య విమర్శకుడు "కాశీభట్టుడు బ్రహ్మయ్య శాస్త్రి."

-కె. శ్రీనివాసు, రామచంద్రపురం



మరుక్షణం తనని చూసుకున్నాడు. కంపించి పోయాడు. కట్టుకున్న తుండు జారిపోయినంత పనైంది. అప్పుడుగాని అతనికి అర్థం కాలేదు. సుందరిని పలకరించాలనే ఆత్రుతలో బాత్ రూమ్‌కు వెళ్లేవాడు ఆగిపోయాడని. ఇప్పుడు ఏమిటి చెయ్యటం? సుందరి తన యింట్లోకి రమ్మని శుభ వర్తమానం వినిపించింది. కానీ ఈ వేషంలో ఎలా వెళ్ళడం? కానీ తప్పదు. వెళ్ళకపోతే సుందరి తనని అసమర్థుడు అనుకుంటుంది. అందుకే రాంబాబు సై అన్నాడు. దాని ఫలితమే ఈ సీను.

• • • •

మంగళవాయిద్యాలు వింటున్నా మెడలో తాళికడుతున్నా ఏడడుగులు కలిసి నడుస్తున్నా రాంబాబు మనసు ఒకే విషయంమీద కేంద్రీకృతమైవుంది. ఎందుకు కస్తూరి లోపలికి ఆహ్వానించి కెవ్వని కేకవేసింది? ఏమైనాసరే కస్తూరిని నిలదీసి అడగాలి. అంతవరకు తనకి మనశ్శాంతి లేదు.

హడావిడంతాసద్దుమణిగింతర్వాత ఏకాంతం చూసుకుని రాంబాబు అడిగాడు- "కస్తూరీ ఎందుకు నన్ను మోసం చేశావు?"

"మోసమా? చాలా చిత్రంగా మాట్లాడుతున్నారు. మీరు బెస్టుపెట్టమన్నారు. పెట్టాను. మీరు నెగ్గారు. కానుకగా మీకు నా సర్వస్వం అర్పించాలనుకున్నాను. మీరు కోరుకున్నదీ ఇదేగా? ఇందులో తప్పేముంది?"

రాంబాబు మళ్ళీ ఆలోచనల్లోపడ్డాడు. తను అడిగిన ప్రశ్న మరిచిపోయాడు. కస్తూరి అందం చూసి ముఖం తిప్పుకున్నాడు. ప్రశ్న నెమరువేసుకొని మళ్ళీ అడిగాడు.

"లోపలకు రమ్మని, తీరా వచ్చిన తర్వాత అల్లరిచేయటం నలుగుర్ని పిలవటం మోసం కాదా?"

రాంబాబు ఇప్పుడు మెలికలు తిరగడంలేదు. భర్త అనే హోదా సంపాయించాడు. అడిగే అధికారం తనకు వుందనీ, సంజాయిషీ యిచ్చే బాధ్యత భార్యకుందని తను నమ్ముతున్నాడు.

"ఏమో అనుకున్నాను. శ్రీవారు చాలా గట్టివారే! నిలదీసి అడుగుతున్నారు. అయితే చెప్తాను. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను"

"నాన్‌సెన్స్ నేనడిగే ప్రశ్నకు నువ్వు చెప్పే సమాధానానికి పొంతనలేదు. నువ్వు ఎందుకు అలా అరిచావు"

"సరే. నేను అరవలేదనుకోండి మీరు ఏమి చేసివుండేవారు? ఆలోచించి సమాధానం చెప్పండి"


రాంబాబు మళ్ళీ ఆలోచన్లో పడ్డాడు. అవును కస్తూరంటే అతనికి ఆకర్షణమాత్రమే వుంది. పెళ్ళి చేసుకోవాలనే ఆలోచన అతనికి ఎన్నడూ రాలేదు. తను పెళ్ళే చేసుకోవాలనుకుంటే కస్తూరికంటే అందమైనవాళ్ళు కట్నం తెస్తూ మరీ వస్తారు. తనకు ఏంతక్కువ? మంచి ఉద్యోగం అంతో ఇంతో ఆస్థి అన్నీ వున్నాయి. అలాంటప్పుడు కస్తూరే కవాలా? తను ఇరకాటంలో పడి కస్తూరిని చేసుకున్నాడు. అప్పుడు అతడు ఆ నిర్ణయం తీసుకాకపోతే తన ఉద్యోగం ఊడటమేకాకుండా కటకటాల చువ్వలు లెక్కపెట్టేవాడు. అంతకంటే కస్తూరిని చేసుకోవడమే నయం అనుకున్నాడు. తను తొందరపడ్డాడు. తన తొందరకు కారణం కస్తూరే అనె పురికొల్పింది. తను వెనుకా ముందూ ఆలోచించకుండా కస్తూరి ఇంట్లోకి ప్రవేశించాడు.

"ఏమండీ! అయిందేదో అయింది. నాకు ఆ క్షణంలో ఏమి చెయ్యాలో తెలియక అలా అరిచాను. అంత రాద్ధాంతం అవుతుందని అనుకోలేదు. అయినా సుఖాంతమేగా? ఇప్పుడెందుకు ఈ రభస. మర్చిపోండి"

"ఏమండీ! మీరు చాలా ఉన్నతమైనవారు. ఇంత సంస్కారంకల భర్త దొరకడం నా అదృష్టం. అంతా మన మంచికే జరిగింది. కాలాన్ని వృధాచేయకండి అని మా నాయనమ్మ ఈ గదిలోకి వచ్చే ముందు చెప్పింది. ఆతర్వాత మీ యిష్టం"

రాంబాబు ముఖం వికసించింది. కస్తూరి హింట్ అర్థమయింది. మళ్ళీ మొదటి సీను గుర్తుకు వచ్చింది. కానీ తనకు ఇప్పుడు ఆ భయం లేదు. కస్తూరి బిగ్గరగా అరవదు. అరచినా యిప్పుడు ఎవ్వరూ పట్టించుకోరు.

కస్తూరి రాంబాబును అల్లుకుపోతూ అనుకుంది- తను ఆమాత్రం చొరవ తీసుకోకపోతే రాంబాబు అందరి మగవాళ్ళలా పబ్బం గడుపుకుపోయేవాడు. తను పెళ్ళికాని తల్లిగా మిగిలిపోయేది. •




## ప్రేయసిప్రియులు తీసుకొనవలసిన జాగ్రతలు!




1 పరిచయానికినాంది వంటిల్లు కాకూడదు.

2 సినిమాలకు వెళ్ళాల్సివస్తే, కొత్తగా రిలీజయిన సినిమా పోస్టర్లవైపు కన్నెత్తి చూడకూడదు.

3 అమాయకంగా కన్పించాలి- ఎంతగా అంటే- మీ ప్రేయసి ప్రియుడు "ఎదురుపడగానే ఆయ్యో! ఇందిరాగాంధిగార్ని హత్యచేసారట!" అంటు హోరున ఆశ్చర్యపోవాలి!

4 తెలుగు నవలల్ని ప్రజెంట్ చేయకూడదు.

5 ప్రతిచిన్న విషయానికి విపరీతంగా స్పందించాలి. కళ్ళలో కాస్త కారప్పొడి చల్లుకొని బెక్కుతూ "నిన్నరాత్రి నా అజాగ్రతవల్ల ఓ నల్లిపిల్ల చనిపోయిందరండి" అంటూ అవసరం వస్తే గుక్కపట్టి ఏడవడానికి 'రెడీ' అయిపోవాలి.

6 పంజాబి డ్రస్సులోవచ్చిన ప్రేయసితో 'మీ పెట్టికోట్ అద్భుతం' అంటూ పొగడాలి.

7 భూతుసాహిత్యాన్ని వీలయినంత విపులంగా (చర్చ చివరకు వెడెక్కిపోయేంతవాడిగా) విమర్శించాలి!

8 పై జాగ్రతలన్ని పాటించి హాస్పిటల్ నుండి డిచ్ఛార్జికాగానే నా అడ్రసుకొరకు కత్తి పట్టుకొని స్రవంతి ఆఫీసుకురావాలి!

— వారియర్